Follow: @ANNTELUGU

14-01-2026

ANN తెలుగు

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 20 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## రేవంతన్న బస్తీబాట షురూ

### ఆదిలాబాద్‌లో కంది శ్రీనివాస రెడ్డి పాదయాత్ర


ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ కార్యక్రమం

మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంకట్టాలని పిలుపు

**ఆదిలాబాద్, మహా:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పురపాలక పరిధిలో రేవంతన్న బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో గల వార్డులలో తను పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. మంగళవారం 7,8 వార్డులలోని కేఆర్కే కాలనీలో ఆయన పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పర్యటించారు.

మిగతా 2లో

**టాప్ న్యూస్**



### విజయ్ సినిమాకు రాహుల్ గాంధీ సపోర్ట్

- తమిళుల గొంతు నొక్కుతున్నారంటూ కేంద్రంపై ఫైర్

02



### నాకు శత్రువులు లేరు

- ప్రజల గుండెల్లో స్థానం కోసం నా ఆరాటం
- ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు

02



### ప్రతి కుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందే

- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక

02



## 1500 మంది ఉద్యోగులపై మెటా వేటు

**మహా :** ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా ప్లాట్‌ఫామ్స్ ఈ ఏడాదిలో తన రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో సుమారు 1500 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించుకుంది. ఈ సంఖ్య రియాలిటీ ల్యాబ్స్ విభాగంలోని ప్రస్తుతం పనిచేస్తున్న సుమారు 15,000 మంది ఉద్యోగులలో పది శాతానికి సమానం. ఈ కోతలు వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ మెటావర్స్ ప్రాజెక్టులపై పనిచేసే ఉద్యోగులను ప్రభావితం చేస్తాయి.




## ఈసారి మహా జాతరకు 3 కోట్ల మంది హాజరయ్యే అవకాశం

- సమ్మక్క–సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి
- రూ. 250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

02

### 123 మునిసిపాలిటీలు.. 2996 వార్డులు

- కార్పొరేషన్లలో నిజామాబాద్ టాప్
- రాష్ట్రంలో అతిపెద్ద మునిసిపాలిటీ ఆదిలాబాద్
- ఈనెల 20 తర్వాత షెడ్యూల్ విడుదల
- 16 నుండి జిల్లాలకు సీఎం రేవంత్



## మునిసిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

TELANGANA MUNICIPAL ELECTIONS

హైదరాబాద్, మహా : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం చకచకా ఏర్పాట్లు చేస్తోంది . రాష్ట్రంలోని మొత్తం 123 మున్సిపాలిటీల పరిధిలో ఓటర్ల తుది జాబితా విడుదలైంది. ఈ గణాంకాల ప్రకారం, మొత్తం 2,996 వార్డుల్లో కలిపి 52,43,023 మంది ఓటర్లు తమ ఓటు హక్కును కలిగి ఉన్నారు. గతంతో పోలిస్తే పట్టణ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడం విశేషం. మున్సిపల్ ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తం 123 మున్సిపాలిటీలకు గానూ ఏకంగా 113 మున్సిపాలిటీల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఓటర్లలో 51.1 శాతం మంది మహిళలు ఉండగా, వీరి సంఖ్య 26,80,014 గా ఉంది. పురుష ఓటర్లు 25,62,369 (48.9 శాతం) ఉండగా, ఇతరులు 640 మంది ఉన్నారు. పట్టణ ఓటర్ల జాబితాను నిశితంగా గమనిస్తే, పురుషుల కంటే మహిళలు దాదాపు 1.17 లక్షల మంది ఎక్కువగా ఉన్నారు. కేవలం 10 మున్సిపాలిటీల్లో మాత్రమే పురుష ఓటర్లు ఆధిక్యంలో ఉండగా, మిగిలిన చోట్ల మహిళలే నిర్ణాయక శక్తిగా మారనున్నారు. ఈ గణాంకాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యూహాలను మార్చే అవకాశం ఉంది.

### 16 నుండి జిల్లాలకు సీఎం రేవంత్

ఈనెల 16 నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు బయలుదేరుతున్నారు. 16న ఆదిలాబాద్ లో చనకా కొరాటా బ్యారేజీ సందర్శన, నిర్మల్ బహిరంగసభ, 17న జడ్చర్ల, మహబూబ్ నగర్ సభలు, 18న ఖమ్మం, మేడారంలలో సీఎం రేవంత్ పర్యటించనున్నారు.

### మునిసిపాలిటీలలో ఆదిలాబాదే పెద్దది

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన ఈ అధికారిక గణాంకాలు పట్టణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీస్తున్నాయి. వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిన అధికారులు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్ణాయక శక్తిగా ఉన్న మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు ఫిబ్రవరి లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన గణన ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే, ఈనెల 20 తర్వాత షెడ్యూల్ వచ్చే అవకాశముంది.

## ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తాం

### కవితను కాంగ్రెస్‌లో చేర్చుకోం

- కేసీఆర్ కొడుకుకి ఒక జిల్లా, బిడ్డకి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారు
- ఇంచార్జీ మార్పు ఊహాగానాలే
- గెలుపుగుర్రాలకే మునిసిపల్ టికెట్లు
- పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చిట్ చాట్



**హైదరాబాద్, మహా :** ఏప్రిల్ లో కార్పోరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని, కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మీడియాతో చిట్ చాట్ చేసిన ఆయన అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీల విషయంలో పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఏఐసీసీ ఇంచార్జ్ మార్పు ఊహాగానాలేనని, వాస్తవం లేదన్నారు. ఏప్రిల్ లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని, పదవులు తక్కువ ఆశావహులు ఎక్కువగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ సినిమావాళ్ళు సమానమేనని, మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరపున ఒక కమిటీ వేస్తామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని, గెలిచే అభ్యర్థులకే టికెట్లు

మిగతా 2లో

## మునిసిపల్ ఎన్నికల్లో ఒంటరిపోరు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు.. చలాన్ల అంశంపై ఫైర్



**హైదరాబాద్, మహా :** త్వరలో జరగనున్న పురపాలక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. మంగళవారం మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన రాంచదర్ రావు బీజేపీకి ఎవరు మద్దతిచ్చినా స్వాగతిస్తామని పేర్కొన్నారు. జనసేన పోటీపై ప్రస్తావించగా అది ఆ పార్టీ నిర్ణయం కావచ్చని, ఇంతవరకు తనకే సమాచారం లేదని, ఎవరూ తనను ఈ విషయంపై సంప్రదించలేదన్నారు. బీజేపీ ఎదుగుదలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేకపోతున్నాయని, అందుకే విమర్శలు చేస్తున్నాయని అన్నారు.

మిగతా 2లో



## ఈసారి మహా జాతరకు 3 కోట్ల మంది
# హాజరయ్యే అవకాశం

- సమ్మక్క–సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి
- రూ. 250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



**హైదరాబాద్, మహా :** ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై మంగళవారం సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో ఇద్దరు మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యతనిస్తున్నట్టు అన్నారు. ఇందుకోసం ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై సీఎం నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కరించారు.



# రేవంతన్న బస్తీబాట షురూ

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ఆదరించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేసారు. తను ఎల్లప్పుడు ఆదిలాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అన్ని వర్గాలతో ఉన్న ప్రజలతో ఇది మినీ ఇండియా అని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేఆర్కే కాలనీలో దాదాపు ఆరువేల ఇండ్లు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బాదన్ గంగన్న,మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ ,కొండ గంగాధర్ ,మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్ ,సందానర్సింగ్, కలాల శ్రీనివాస్ జాఫర్ ,ఇమ్రాన్, రామ్ కుమార్, లక్ష్మణ్, లోక ప్రవీణ్ రెడ్డి,శాంతన్ రావు, భోజారెడ్డి , దేవిదాస్ చారి ,భూపెల్లి శ్రీధర్, అల్చేట్టి నాగన్న, షకీల్ ,ఇజ్జగిరి సంజయ్,బూర్ల శంకరయ్య,బొమ్మకంటి రమేష్,అజయ్, మంచికట్ల ఆశమ్మ, శ్రీలేఖ , లత , సోనియా మంథని, అన్నపూర్ణ, కాలనీ నాయకులు దాసరి ఆశన్న, సంతోష్, జుబేదా, శ్రీరామ్, కుర్ర నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాకు శత్రువులు లేరు

- ప్రజల గుండెల్లో స్థానం కోసం నా ఆరాటం
- ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా :** నాకు శత్రువులు లేరు.. ప్రజల సంక్షేమమే నా ఎజెండా అని ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బొల్లారంలో RUB విస్తరణ పనులకు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. వార్డు మెంబర్ల దగ్గర నుంచి ఎంపీ వరకు అందరూ ప్రజల ఓట్లతోనే గెలుస్తారని తెలిపారు. అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్ల నిలయం అని పేర్కొన్నారు. ఇది అదృష్టం మరోపక్క శాపం అని, ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని పార్లమెంట్‌లో మాట్లాడి, మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రైల్వే పనులకు రాష్ట్ర ప్రభుత్వం షేర్ ఇవ్వకపోయినా, భూసేకరణ చేసి ఇవ్వకపోయినా పనులు ఆగిపోతున్నాయి అని మొత్తం నిధులు కేంద్రమే భరిస్తుందని చెప్పారు. పోస్టర్ల మీద ఫోటోల కోసం కాదు ప్రజలకు గుండెల్లో స్థానం కోసం నా ఆరాటం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నాకు శత్రువులు లేరు.. ప్రజల సంక్షేమమే నా ఎజెండా అని పేర్కొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల్లో ఒంటరిపోరు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మంచి ఫలితాలను అందుకున్నారని, రాష్ట్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలలో దాదాపు 90 శాతం గ్రామ పంచాయతీలలో బీజేపీ గెలిపించదని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీపై విలేకరులు ప్రశ్నించగా.. ఆమె పార్టీ పెడతారో లేదో తనకు తెలియదని బదులిచ్చారు.

**చలాన్ల విషయంలో అలా చేయడం సరికాదు**

ట్రాఫిక్ చలాన్లపై ఇకపై డిస్కౌంట్లు ఉండవని.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే నేరుగా బ్యాంకు ఖాతా నుంచే జరిమానా కట్ అయ్యేలా టెక్నాలజీ ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ బీజేపీ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. బ్యాంకు ఖాతాల అనుసంధానం వల్ల ప్రజల ఆర్థిక గోప్యతకు భంగం కలుగుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను సక్రమంగా అమలు చేయడానికి తాము వ్యతిరేకం కాదని, అయితే వాహనదారుల నుంచి జరిమానా వసూలు కోసం వారి బ్యాంకు అకౌంట్లను ఆర్టీఏ వ్యవస్థతో అనుసంధానించడం సరైంది కాదన్నారు. దీన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఖాళీ అయిన ఖజానాను భర్తీ చేసేందుకు సీఎం అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇలా చేయడం వల్ల సామాన్యుల బ్యాంకు ఖాతాల వివరాలు, వారి ఆర్థిక గోప్యత ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సంచార్ సాథీ'యాప్ వల్ల ప్రజల ప్రైవసీకి ముప్పు ఉందని అప్పట్లో కాంగ్రెస్ ఆరోపణలు చేసిందని, మళ్లీ ఇప్పుడు అదే వారు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రజల బ్యాంకు ఖాతాల్లోకే చొరబడి డబ్బులు కట్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. వారిది ద్వంద్వ వైఖరి అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వింతగా ఉందని రాంచందర్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రతిపాదనతో కాంగ్రెస్ హిపోక్రసీ బయటపడిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మహిళా ఐఏఎస్ లను కించపరిచేలా
# ఆరోపణలు

### సజ్జనార్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేసిన డీజీపీ

**హైదరాబాద్ , మహా :** తెలంగాణలో మహిళా ఐఏఎస్ ఆఫీసర్ ను కించపరిచేలా పలు మీడియాలో వచ్చిన కథనాలు, నారాయణపేట జిల్లా మద్దూరులో నమోదైన కేసుల్లో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేశారు. మహిళా ఐఏఎస్ ను కించపరిచేలా వార్తా కథనాలు ప్రచారం చేశారని తెలంగాణ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ కేసు నమోదు చేయగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అసభ్యకరంగా పోస్టు చేశారని కావలి వెంకటేశ్ పై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహా ఇచ్చిన ఫిర్యాదుపై ఈ నెల 11న కేసు నమోదు అయింది. ఈ రెండు కేసులపై దర్యాప్తు చేపట్టేందుకు హైదరాబాద్ సిటీ సీపీ వి.సి సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ను ఏర్పాటు చేశారు. సిట్ లో నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకట లక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్ సెల్ సీఐ శంకర్ రెడ్డి, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ ఎస్ఐ హరీశ్ ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు అసభ్యకరంగా పోస్టు చేసి తెలంగాణ పబ్లిక్ టీవీ వాట్సప్ గ్రూప్ లో పోస్టు చేశారని కావలి వెంకటేశ్ పై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహఫిర్యాదు ఇచ్చారు. ఈ ఫిర్యాదుపై ఈ నెల 11న కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో ఈ రెండు కేసుల దర్యాప్తును వేగంగా పూర్తి చేసి, చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సిట్ ను డీజీపీ ఆదేశించారు.

## ప్రతి కుక్క కాటుకు పరిహారం
# చెల్లించాల్సిందే

### రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక

**మహా :** జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై కుక్కల దాడిలో గాయపడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భారీ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. గత ఐదేళ్లుగా వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలను రాష్ట్రాలు సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తినట్లు అభిప్రాయపడింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. అదే విధంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోమని సూచించింది. రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని తెలిపింది. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేసింది.

## తెలంగాణలోని రైస్ మిల్లులపై
# విజిలెన్స్ ఆకస్మిక దాడులు

- రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లింపు
- పక్కా సమాచారంతోనే దాడులు- విజిలెన్స్ డిజి శిఖాగోయల్

**మహా, తెలంగాణబ్యూరో:** తెలంగాణలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (వీ&ఈ) అధికారులు కొరడా ఝుళిపించారు. 9 జిల్లాల్లోని 19 రైస్ మిల్లులపై ఏకకాలంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు సంబంధించి 14 మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒక మిల్లును మూసివేశారు. ప్రభుత్వం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు (కస్టమ్ మిల్లింగ్ రైస్ సీఎంఆర్) రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తుంది. అయితే, జనవరి 12న మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మిల్లులపై దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు తేలింది. మొత్తం 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు. ప్రధానంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, నారాయణపేటలో రూ.15.91 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నష్టాన్ని రాబట్టాలని, వారి లైసెన్సులను రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్‌ను మూసివేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ స్పష్టం చేశారు. "నిఘా వర్గాల సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించి భారీ మోసాన్ని బయటపెట్టాం. మరో ఐదు మిల్లులకు రికార్డుల నిర్వహణలో లోపాలపై నోటీసులు జారీ చేశాం" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. అయితే, ఇలాంటి అక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు గండికొడుతున్నాయి. భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా అక్రమాలను గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14432కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

## మార్షల్ ఆర్ట్స్ లో మీ విజయం
# స్ఫూర్తిదాయకం

- దశాబ్దాల సాధనతో యువ తరానికి అద్భుత సందేశం ఇచ్చారు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అభినందించిన ప్రధాని మంత్రి మోదీ



**అమరావతి, మహా:** జపనీస్ కత్తి సాము కళ కెంజుట్సులో అధికారిక ప్రవేశం పొందడం ద్వారా అరుదైన ఘనత సాధించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఈ మేరకు సందేశాన్ని పంపారు. "జపనీస్ మార్షల్ ఆర్ట్స్ రంగంలో మీరు సాధించిన విజయాలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నాను. కెంజుట్సులో అధికారిక ప్రవేశంతో ఘనత సాధించినందుకు నా హృదయపూర్వక అభినందనలు. ఇటు ప్రజా జీవితంలో, అటు సినిమా కెరీర్ లో బిజీగా ఉంటూనే క్రమశిక్షణతో, నిజాయితీతో మార్షల్ ఆర్ట్స్ అభ్యసించడం ప్రశంసనీయం. మార్షల్ ఆర్ట్స్ లో దశాబ్దాలపాటు అంకిత భావంతో మీరు చేసిన సాధన స్ఫూర్తిదాయకం. మీ విజయం ద్వారా వృత్తిపరమైన బాధ్యతలు కొత్త విషయాలు నేర్చుకునేందుకు అడ్డంకి కాదన్న బలమైన సందేశాన్ని యువతరానికి ఇచ్చారు. యుద్ధ కళలు అభ్యసించడానికి శారీరక బలంతోపాటు మానసిక సమతుల్యత, సహనం, స్వీయ నియంత్రణ అవసరం. ఇంతటి కఠినమైన సంప్రదాయాన్ని అనుసరించడం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోంది. ఆరోగ్యకరమైన, చురుకైన సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో రూపొందించిన ఫిట్ ఇండియా లాంటి కార్యక్రమాలకు ప్రజా జీవితంలో ఉన్న మీలాంటి వ్యక్తులు స్ఫూర్తినివ్వాల్సిన అవసరం ఉంది. ఫిట్నెస్ పట్ల మీకున్న క్రమశిక్షణ, నిబద్ధత ఎంతో మందికి ప్రేరణ ఇస్తుంది. మీరు సాధించిన ఈ విజయానికి మరోసారి అభినందనలు. భవిష్యత్తులో మీరు చేసే ప్రతి ప్రయత్నంలో విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని మోదీ తమ సందేశంలో పేర్కొన్నారు.

## మీ అభినందన సందేశం నాకు గొప్ప గౌరవం : పవన్ కళ్యాణ్


అభినందన సందేశం పంపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మోదీకి కృతజ్ఞత సందేశ లేఖను పంపించారు. "శ్రీ మోదీజీ పంపిన ఆత్మీయ అభినందన సందేశం నాకు గొప్ప గౌరవం. ప్రేమపూర్వకమైన మీ సందేశం నాకు మరింత ప్రోత్సాహాన్నిస్తాయి. యుద్ధకళల పట్ల క్రమశిక్షణ, ఏకాగ్రత ఏళ్ల తరబడి నా జీవిత ప్రయాణంలో అంతర్భాగంగా ఉంది. యుద్ధకళలు శారీరక శ్రమ, ఏకాగ్రతతోపాటు ఒత్తిడిని తట్టుకునే శక్తినిస్తాయి. జీవిత కాల అభ్యాసం, స్వీయ వృద్ధిపై మీరిచ్చిన సందేశం ఎంతో స్ఫూర్తినిస్తుంది. ప్రజారోగ్య పరిరక్షణ కోసం మీరు తీసుకువచ్చిన ఫిట్ ఇండియా లాంటి కార్యక్రమాలు మీ దూరదృష్టికి నిదర్శనం. మీ నాయకత్వంలో బలమైన మరియు దృఢమైన భారతదేశం నిర్మితమవుతుంది. స్వామి వివేకానంద ఆకాంక్షించిన బలమైన సమాజం ఆవిష్కృతం అవుతుంది. ఆరోగ్యకరమైన, క్రమశిక్షణగల సమాజం కోసం నిరంతరం మీరు చేస్తున్న ప్రయత్నాలు ప్రతి భారతీయుడికీ ప్రేరణనిస్తాయి. మీలాంటి గొప్ప నాయకుడి నుంచి లభించిన ఈ ప్రోత్సాహం అంకిత భావంతో ప్రజలకు సేవ చేయాలన్న నా సంకల్పానికి మరింత బలాన్నిస్తుంది. ప్రతి అడుగులో మీరిస్తున్న మద్దతుకు రుణపడి ఉంటాను" అన్నారు.

## విజయ్ సినిమాకు రాహుల్ గాంధీ
# సపోర్ట్

### తమిళుల గొంతు నొక్కుతున్నారంటూ కేంద్రంపై ఫైర్

**మహా:** తమిళ అగ్రనటుడు, టీవీకే అధినేత విజయ్ చివరి సినిమాగా తెరకెక్కిన 'జననాయగన్' విడుదల ఆగిపోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పందించారు. 'జననాయగన్' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందన్నారు. ఈ మేరకు విజయ్ సినిమాకు ఆయన మద్దతు ప్రకటించారు. 'జననాయగన్'ను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతి మీదే దాడి చేయడమే అని స్పష్టం చేశారు. మంగళవారం విషయంపై కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. తమిళుల గొంతును ఎవరూ నొక్కలేరని హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ
# కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం



**హైదరాబాద్:** సంక్రాంతి పండగ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన 7వ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి ఈనెల 15 వరకు నిర్వహించే ఫెస్టివల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మిఠాయిలు, తెలంగాణ పిండి వంటలతో కూడిన 60 స్టాళ్లు అందుబాటులో ఉన్నాయి. 120 హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 15 రాష్ట్రాల నుంచి 55 దేశవాళీ కైట్ క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఫెస్టివల్‌లో వీక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరగనుంది.

## ఏప్రిల్‌లో కార్పోరేషన్ ఛైర్మన్లను
# భర్తీ చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కేటాయిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప భవిష్యత్తు లేదన్నారు. బీజేపీని తెలంగాణలో నమ్మే పరిస్థితి లేదని, కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తోందన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందన్నారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు.

**మంత్రులకు, సీఎంకు మధ్య గ్యాప్ లేదు**

శ్రీరాముడికి బీజేపీకి సంబంధమేంటి? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. మేం హిందూ ఆచారాలను పాటిస్తాం. హిందూ సెంటిమెంట్ తో ఓట్లు అడగమన్నారు. తనకు సీఎం రేవంత్ కు మధ్య మంచి సాన్నిహిత్యం ఉందని, మంత్రులకు, సీఎం మధ్య గ్యాప్ లేదన్నారు. మంత్రివర్గంలో ఒకటి రెండు స్థానాలు ఖాళీ ఉండడం సాధారణ విషయమేనన్నారు. ముఖ్యమంత్రి ఇతర మంత్రుల శాఖల్లో తలదూర్చరని, మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారన్నారు. డీ సెంట్రలైజేషన్ కోసమే క్యాబినెట్ సమావేశం మేడారంలో చేస్తున్నారన్నారు. కేసీఆర్ కొడుకుకి ఒక జిల్లా, బిడ్డకి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని విమర్శించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని, శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ ను ఎవరు ముట్టుకున్నారని తలసాని గాబరపడుతున్నారు? వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేష్ గౌడ్ అన్నారు.

# హైదరాబాద్ జీవనాడి మూసీకి పునర్జీవనం...

హైదరాబాద్ నగరానికి జీవనాడిగా నిలిచిన మూసీ నది నేడు గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. ఒకప్పుడు తాగునీటి అవసరాలకు, సాగునీటి ఆధారంగా ఉన్న మూసీ నది, కాలక్రమేణా నిర్లక్ష్యం, అక్రమ కబ్జాలు, తీవ్ర కాలుష్యంతో ప్రమాదకర స్థితికి చేరుకుంది. నగర అభివృద్ధి పేరుతో మూసీని విస్మరించిన విధానం నేడు తీవ్ర పర్యావరణ సమస్యలకు దారి తీసింది.అలాంటి మూసీ నదిని తిరిగి పూర్వ వైభవానికి తీసుకురావాలనే సంకల్పంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలను రూపొందించింది. ఈ దిశగా తొలి అడుగుగా జాతిపిత మహాత్మా గాంధీ బాపుఘాట్ వరకు గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనతో ప్రజల్లోనే కాదు, పర్యావరణవేత్తల్లోనూ మూసీ పునర్వైభవంపై కొత్త ఆశలు చిగురించాయి. మూసీ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వాలు కూడా పలు ప్రయత్నాలు చేసినప్పటికీ, పరిపాలనా అడ్డంకులు, నిధుల కొరత, రాజకీయ నిర్లక్ష్యం వంటి కారణాలతో ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఫలితంగా 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా పనుల మధ్యలోనే ఆగిపోయాయి. ప్రభుత్వం తాజా ప్రకటనతో మాత్రం పరిస్థితి మారుతుందన్న నమ్మకం వ్యక్తమవుతోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆహ్లాదకరమైన, పచ్చదనంతో కూడిన వాతావరణాన్ని ఆశిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ సౌందర్యాన్ని పెంపొందించేలా ఈ ప్రణాళికలు అమలైతే, మూసీ నది పునరుజ్జీవనం హైదరాబాద్ భవిష్యత్తుకు దిశానిర్దేశకంగా నిలవడం ఖాయం. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో పుట్టి దాదాపు 267 కిలోమీటర్ల మేర ప్రవహించి నల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలిసే మూసీ నది ఒకప్పుడు ఔషధ గుణాలు కలిగిన నీటివనరుగా పేరొందింది. మూసీ నీరు తాగితే వ్యాధులు నయమవుతాయని ప్రజల విశ్వాసం ఉండేది. కానీ నేడు అదే మూసీ నీరు పరివాహక ప్రాంతాల ప్రజలకు వ్యాధుల పుట్టగా మారడం అత్యంత విషాదకరం. మూసీ నది చరిత్ర ఘనమైనది. హైదరాబాద్ నగరంలోని లంగర్‌హౌస్ వద్ద ఈసీ నది, మూసా నది కలిసి మూసీగా ప్రవహిస్తుంది. ప్రముఖ ఇక్ష్వాకు వంశ రాజు ముచుకుందుడు రుషిగా మారిన తర్వాత ఆయన పేరుతో ముచికుంద నది ఏర్పడి కాలక్రమేణా మూసీగా మారిందనే కథనాలు ఉన్నాయి. ప్రముఖ రచయిత ఏనుగుల వీరస్వామి తన 'కాశీ యాత్ర చరిత్ర'లో మూసీ వంతెన పటిష్ఠతను ప్రస్తావిస్తూ, ఒకేసారి ఏనుగులు నడిచినా చెక్కుచెదరకుండా ఉండేదని పేర్కొన్నారు. ఘన చరిత్ర కలిగిన మూసీ పరివాహక ప్రాంతంలో ఒకప్పుడు లక్ష ఎకరాలకు పైగా భూమి సాగయ్యేది. అరుదైన చందమామ చేపతో పాటు 25 రకాల చేపలు మూసీలో జీవించేవి. హైదరాబాద్‌కు ప్రధాన జల వనరుగా ఉన్న మూసీ, 1908లో వచ్చిన ఘోర వరదల్లో సుమారు 15 వేల మంది మృతి చెందడానికి, 80 వేల మంది నిరాశ్రయులయ్యేందుకు కారణమైంది. ఆ విపత్తు అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గదర్శకత్వంలో గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిజాం ప్రభుత్వం నిర్మించింది. అయినప్పటికీ 1930, 1954, 1970, 2000, 2016, 2020, 2023 సంవత్సరాల్లో వరదలు మూసీ పరివాహక ప్రాంతాలను ముంచెత్తాయి.




గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 70 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీ, నగర ఆధునీకరణ పేరుతో తీవ్ర కబ్జాలకు గురై, పారిశ్రామిక వ్యర్థాలతో కలుషితమై ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నదుల్లో 22వ స్థానాన్ని దక్కించుకోవడం దురదృష్టకరం. నగర శివార్లతో పాటు నల్గొండ జిల్లాలోకి ప్రవేశించే సమయానికి మూసీ నీరు గ్రామీణ ప్రజల జీవనానికి ముప్పుగా మారుతోంది.

మూసీ సుందరీకరణ, ప్రక్షాళన ప్రయత్నాలు నిజాం కాలం నుంచే ప్రారంభమయ్యాయి. చివరి నిజాం పాలనలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో 14 పార్కులను నిర్మించారు. అనంతరం ఆక్రమణలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. 1997లో టీడీపీ ప్రభుత్వం 'నందనవందనం' పేరుతో బాపుఘాట్-నాగోలు మధ్య అభివృద్ధి పనులు చేపట్టినా 2001లో నిలిచిపోయాయి. 2005లో వైఎస్ఆర్ ప్రభుత్వం 'సేవ్ మూసీ' పేరుతో రూ.330 కోట్లు మంజూరు చేసినా ఫలితం కనిపించలేదు. 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి భారీ అంచనాలు రూపొందించినా నిర్వహణ లోపాలు, రాజకీయ నిర్లక్ష్యంతో ప్రక్షాళన పట్టాలెక్కలేదు.

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూసీ ప్రక్షాళనకు వేగంగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. బడ్జెట్ లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్లు కేటాయించడమే కాకుండా, మొదటి దశలో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేర 'గాంధీ సరోవర్' పేరుతో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఏడీబీ రూ.4,100 కోట్ల రుణానికి ముందుకు రావడం ప్రాజెక్టుకు మరింత బలాన్ని చేకూరినట్టయింది.

బాపుఘాట్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహం, మ్యూజియం, అన్ని



**-అమరవాజీ నాగరాజు**
**టీపీసీసీ చీఫ్ పీఆర్ఓ**

మతాల ప్రార్థనా మందిరాల నిర్మాణం వంటి ప్రతిపాదనలు మూసీని సాంస్కృతిక కేంద్రంగా మార్చే దిశగా ఉన్నాయి. రాబోయే రెండేళ్లలో గోదావరి జలాలను తరలించి మూసీకి శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం గమనార్హం. కబ్జాలపై 'హైడ్రా' ద్వారా చర్యలు, పేదలకు పునరావాసం వంటి సమతుల్య విధానం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది.

ప్రపంచ నదుల దినోత్సవం నాటికి మూసీ ప్రక్షాళన గాడిలో పడితే ప్రజల్లో ఆశలు రెట్టింపవుతాయి. లండన్ థేమ్స్, సియోల్ చియోంగ్‌జియోన్ నదుల్లా మూసీ కూడా పునర్జీవనం పొందగలదనే నమ్మకం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సహకారంతో మూసీ పునరుద్ధరణ జరిగితే, అది హైదరాబాద్ భవిష్యత్తుకు శాశ్వత వరంగా మారుతుంది. నగర అవసరాలకు, రైతుల సాగుకు, పర్యావరణ పరిరక్షణకు మూసీ పునర్జీవనం అనివార్యం ఇదే నేటి తెలంగాణ ప్రజల ఆకాంక్ష.

> గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 70 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీ, నగర ఆధునీకరణ పేరుతో తీవ్ర కబ్జాలకు గురై, పారిశ్రామిక వ్యర్థాలతో కలుషితమై ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నదుల్లో 22వ స్థానాన్ని దక్కించుకోవడం దురదృష్టకరం. నగర శివార్లతో పాటు నల్గొండ జిల్లాలోకి ప్రవేశించే సమయానికి మూసీ నీరు గ్రామీణ ప్రజల జీవనానికి ముప్పుగా మారుతోంది.

> మూసీ సుందరీకరణ, ప్రక్షాళన ప్రయత్నాలు నిజాం కాలం నుంచే ప్రారంభమయ్యాయి. చివరి నిజాం పాలనలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో 14 పార్కులను నిర్మించారు. 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి భారీ అంచనాలు రూపొందించినా నిర్వహణ లోపాలు, రాజకీయ నిర్లక్ష్యంతో ప్రక్షాళన పట్టాలెక్కలేదు.

> తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూసీ ప్రక్షాళనకు వేగంగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. బడ్జెట్ లో 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్లు కేటాయించడమే కాకుండా, మొదటి దశలో ఉస్మాన్ సాగర్, హిమాయత్‌సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేర 'గాంధీ సరోవర్' పేరుతో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

> ప్రపంచ నదుల దినోత్సవం నాటికి మూసీ ప్రక్షాళన గాడిలో పడితే ప్రజల్లో ఆశలు రెట్టింపవుతాయి. లండన్ థేమ్స్, సియోల్ చియోంగ్‌జియోన్ నదుల్లా మూసీ కూడా పునర్జీవనం పొందగలదనే నమ్మకం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సహకారంతో మూసీ పునరుద్ధరణ జరిగితే, అది హైదరాబాద్ భవిష్యత్తుకు శాశ్వత వరంగా మారుతుంది.

## చిత్తడి నేలను గుర్తించండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపునకు పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన వెట్ ల్యాండ్( చిత్తడి నేలల ) గుర్తింపు, పరిరక్షణకు వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలో చిత్తడి నేలలు, దాని ప్రాముఖ్యత చిత్తడి నేలల నోటిఫికేషన్ ఆవశ్యకత గురించి వివరించారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల డేటాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వెట్ ల్యాండ్ పరిమితి స్పష్టంగా తెలిసేలా సర్వే శాఖ సహకారంతో పట్టా భూములు సర్వే నంబర్లు స్పష్టంగా తెలిసేలా పొందుపరచాలని



అన్నారు. ఇళ్లల్లో స్వభావ మార్పు చేయకుండా నిర్మాణ వ్యర్థాలు శుద్ధి చేయని వ్యర్థాలు వేయకుండా పర్యవేక్షించాలని అన్నారు. అనంతరం డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ చిత్తడి భూముల జియో ట్యాగింగ్ చేస్తున్నామని, ఆయా భూముల్లో నిర్మాణాలు, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారిపేట శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరపై సమీక్ష

**వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారిపేట శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో పాటు అత్యంత భద్రతతో నిర్వహించేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం అధికార యంత్రాంగంతో కలిసి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత శ్రీ సమ్మక్క సారక్క అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఆర్&బి



శాఖ, ఆర్టీసీ శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొని జాతర ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అన్ని మౌలిక సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. అనంతరం అమ్మవారిపేట జాతర కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జాతర కమిటీ సభ్యులకు కండువాలు కప్పి, సంప్రదాయాలను గౌరవిస్తూ, క్రమశిక్షణతో, భక్తుల సేవే లక్ష్యంగా పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావు, 43వ డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్టర్, జాతర కమిటీ చైర్మన్ పూదూరు బిక్షపతి, కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తా

- భోగి సంక్రాంతి కనుమ పండుగల శుభాకాంక్షలు
- రాష్ట్ర అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యేగా ప్రత్యేక కృషి చేస్తానని మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని మంత్రి నివాసంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుతో కలిసి ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా కొండా సురేఖ ప్రజల సమస్యలను ఓపిగ్గా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో నడిపేందుకు మరింతగా కృషి చేస్తానని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైన కాంగ్రెస్ జెండాను మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఎవరు కూడా అధైర్యపడవలసిన అవసరం లేదని కొండా దంపతులు ఎల్లవేళలా వరంగల్ తూర్పు ప్రజల అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేస్తారని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజల బాధలు తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ప్రజలు ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కొండా దంపతులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం..

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..**

**కరీంనగర్ మహా :** కరీంనగర్ కాంగ్రెస్ నాయకులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పష్టం చేశానని తెలిపారు. అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ వచ్చిన వెలిచాల రాజేందర్ రావు డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ కోడూరు సత్యనారాయణ గౌడ్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా తాను కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు అందించిన ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతలకు టికెట్లు దక్కుతాయని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నాయకుల మంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. తను నగర అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించానని పేర్కొన్నారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీత లాగా భావిస్తూ కరీంనగర్ నగరాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రాష్ట్రంలోనే పర్యటక ప్రాంతంగా తయారు చేస్తామని తెలిపారు. కరీంనగర్ రూపురేఖలను సమూలంగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికతో మేనిఫెస్టోతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. కరీంనగర్లో బీఆర్ఎస్ బిజెపి ఆటలు ఇక సాగనివ్వమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బిజెపి నేతలు చీకటి ఒప్పందాలు చేసుకుంటూ ఒకరి గెలుపు కోసం మరొకరు సహాయపడుతున్నారని ఆరోపించారు. వారి ఆగడాలను ప్రజలు గమనించారని వాటికి స్వస్తి పలికే రోజు అసన్నమైందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రాజేందర్రావు పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు అభినందనలు తెలిపారు. రాజేందర్ రావ్ తో కలిసి కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పటిష్టతకు అందరం కలిసిమెలిసి పని చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మహిళల మంగళ హారతులు బోనాలు డప్పు చప్పుళ్ళు ఒగ్గుడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోత.. మార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు.. మైనార్టీ సోదరులు.. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు.. ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ కుల సంఘాల నాయకులు.. కార్యకర్తలు యువత మహిళలు వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగు అడుగునా జనం నీరాజనం పట్టారు. మొట్టమొదట అల్గునూరు చౌరస్తాలో వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రాజేందర్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాజేందర్ రావు కు జెసిబి ద్వారా గజమాలవేసి సత్కరించారు.




## మహా పత్రిక ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

**ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.. 2026 మహా పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ**

**వరంగల్ మహా;** పత్రికా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది మహా తెలుగు దినపత్రిక అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అనతి కాలంలోనే ప్రజల మన్నలను పొంది నిష్పక్షపాతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. మంగళవారం మహా తెలుగు దినపత్రిక 2026 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహా పత్రిక యజమాన్యానికి, ప్రతినిధులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షులు కొరివి పరమేశ్, సీనియర్ నాయకులు గోరంట్ల రాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఎన్ హెచ్ఎం క్యాలెండర్ ఆవిష్కరణ

**హన్మకొండ మహా;** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎన్ హెచ్ ఎం) ఉద్యోగుల హనుమకొండ జిల్లా క్యాలెండర్ 2026 ను హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏలిమినేట్ గణేష్ మరియు హనుమకొండ జిల్లా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# జమ్మూకశ్మీర్‌లో మరోసారి డ్రోన్ల కలకలం.. 48 గంటల్లో రెండోసారి..

జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి మళ్లీ డ్రోన్ల కదలికలు భద్రతా దళాలను ఉలిక్కిపడేలా చేశాయి. రాజౌరి జిల్లాలోని కేరి సెక్టార్, దూంగా గాలి ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో అనుమానాస్పద డ్రోన్లు సంచరించినట్లు నివేదికలు అందాయి. శత్రు దేశం నుండి వచ్చిన ఈ డ్రోన్ల ద్వారా ఆయుధాలు లేదా మాదకద్రవ్యాలను తరలించే అవకాశం ఉందన్న అనుమానంతో సైన్యం అప్రమత్తమైంది.

**సైన్యం సెర్చ్ ఆపరేషన్**

డ్రోన్ల కదలికలను గమనించిన వెంటనే భారత సైన్యం అప్రమత్తమైంది. వాటిని కూల్చివేసేందుకు దళాలు వేగంగా కాల్పులు జరిపాయి. డ్రోన్ల ద్వారా ఏదైనా పేలుడు పదార్థాలు లేదా నిషేధిత వస్తువులను పంపించారా అనే కోణంలో ఆ ప్రాంతమంతటా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. అడవి ప్రాంతం కావడంతో డ్రోన్ల సాయంతోనే గాలింపు చర్యలు చేపడుతున్నారు.

**48 గంటల్లో రెండో ఘటన**

రాజౌరి సెక్టార్‌లో గత 48 గంటల వ్యవధిలో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి. నియంత్రణ రేఖతో పాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి డ్రోన్ కార్యకలాపాలు అకస్మాత్తుగా పెరగడం భద్రతా వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. గతేడాది మే నెలలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇంత తక్కువ సమయంలో వరుసగా డ్రోన్లు కనిపించడం ఇదే మొదటిసారి.

**అప్రమత్తమైన నిఘా వర్గాలు**

చలికాలంలో మంచు కురిసే సమయాన్ని ఆసరాగా చేసుకుని ఉగ్రవాదులు లేదా సరిహద్దు ఆవల ఉన్న శక్తులు డ్రోన్ల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నాయని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. దీనితో ఎల్‌ఓసీ వెంబడి ఉన్న అన్ని పోస్టులను హై అలర్ట్‌లో ఉంచారు. రాత్రిపూట నిఘాను పెంచడానికి యాంటీడ్రోన్ సిస్టమ్స్‌ను కూడా వినియోగిస్తున్నారు.






### గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే

# కీలక పాత్ర: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**21 గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం..**



**రాజేంద్రనగర్, మహా ;** గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో పనిచేయాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం శంషాబాద్ మండలానికి చెందిన 21 గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి. గ్రామాల్లో ప్రతిరోజు పర్యటించి కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలలి. గ్రామాల్లోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నత అధికారులకు తెలుపి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లోని నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే ఇంకుడు గుంతల గురించి ఆరా తీసి, వాటి పురోగతిపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజలకు అందేలా చూడటంలో కార్యదర్శులు వారధిలా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో ముని, ఎంపీఓ రమేష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. 7 లక్షల (ఎల్ఓసి ) పత్రాలను లబ్ధిదారులకు అందజేత**



**రాజేంద్రనగర్ మహా ;** ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో కాటేదాన్, శాంతి నగర్ కు చెందిన లాల్ ముత్యద్ కుమారుడు సాకేత్ లాలు కు కోఠి ఈఎన్టి హాస్పిటల్ వారి పరికరం అమర్చడానికి సీఎం రిలీఫ్ కింద మంజూరైన 7 లక్షల రూపాయలవిలువైన ఎల్ఓసి పత్రాలను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న పేదల కోసం ప్రభుత్వం ఈ ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై తమ ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్ గౌడ్, కాశీగారి యాదగిరి, యాదగిరి, నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

**విజేతలకు బహుమతులు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్ మహా ;** మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి ముగ్గుల పోటీలను తిలకించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ముగ్గల పోటీలో పాల్గొన్న మహిళలకు కార్తీక్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరిజిల్లాలని ఆ దేవుని కటాక్షం ప్రజలపై ఉండాలని, అందరూ ఆనందంగా పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, రఘు యాదవ్, బండరాజేష్ యాదవ్, శ్రీను,బాల్ రాజ్ యాదవ్, రమేష్, లక్ష్మీ, సరిత, భూదేవి, సుగుణమ్మ, లక్ష్మి ప్రసన్న, పుష్ప,పద్మ , లలిత, శిరీష,సారిక, కృష్ణవేణి, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, మహేందర్ ముదిరాజ్, జగదీష్, నరేష్ యాదవ్,అశోక్, నానీ, మధు, కృష్ణ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఒకే కమీషనరేట్ పరిధిలోకి తేవాలి

- ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వం పనిచేయాలి
- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- ముఖ్యమంత్రి, డిజిపికి నివేదించిన మంచిరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పోలీస్ స్టేషన్లను ఒకే పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వానికి నివేదించారు. ఈమేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి బత్తుల శివధర్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ... ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ ను మేడిపల్లి లేదా కుర్మిద్ద గ్రామాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. దీనిని కూడా మహేశ్వరం ఎసిపి పరిధిలో కాకుండా, ఇబ్రహీంపట్నం ఎసిపి పరిధిలోనే కొనసాగించాలని కోరినట్టు తెలిపారు. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ను వనస్థలిపురం ఎసిపి పరిధి నుండి మినహాయించి ఇబ్రహీంపట్నం ఎసిపి పరిధిలోకి తేవాలని విన్నవించారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను హైదరాబాద్ కమీషనరేట్ లో చేర్చడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ఫాక్స్ కాన్, టిసిఎస్, టాటా ఏరోస్పేస్ తదితర సంస్థలు, ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటయ్యాయని చెప్పారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ను హైదరాబాద్ లో కలిపితే దీని పరిధిలోని ఆదిబట్ల, తుర్కయంజాల్ మునిసిపాలిటీలు భవిష్యత్తులో జిల్లా నుండి వేరుపడి, దూరంగా ఉన్న పాతబస్తీతో కలగలిసే మేయర్ పరదిలోకి చేర్చే ప్రమాదముందని ఆయన వివరించారు. దీనివలన తుర్కయంజాల్, ఆదిబట్ల మున్సిపాలిటీల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా ఆలోచించి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని కుర్మిద్ద, మేడిపల్లి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# రాష్ట్రానికి దేశానికి రైతు వెన్నుముక్క

## ఎమ్మెల్యే రంగారెడ్డి

- రైతుల శ్రేయస్సు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- రైతులకు అధునాతన వ్యవసాయ యంత్రాల పంపిణీ
- కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా సర్కార్ దవఖాన
- ఫార్మాసిటీ రద్దుతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్రానికి దేశానికి రైతు వెన్నుముక్క అని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డివిజన్ రైతులకు సబ్సిడీ కింద మంజూరు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం తెలంగాణ రైతులను ఆర్థికంగా మోసం చేసిందని, సబ్సిడీ కింద రైతులకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక కాలంలో రైతులకు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పని చేస్తుందని చెప్పారు.. రైతును రాజుగా చూడాలని కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రైతులు, రైతు కూలీలను ఆదుకుంటామని, రైతులు ఎక్కువగా ఉపయోగించే పరికరాలను అధికారులు సబ్సిడీ ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయం అంటే ఒక పండుగ లాంటిదని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర అందిస్తామని తెలిపారు.

**కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా సర్కార్ దవఖాన....**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సర్కార్ దవఖాన గత పాలకుల నిర్లక్ష్యం వల్ల, సరైన వసతులు లేక అధ్వానంగా తయారైనా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. దవఖానకు రోగంతో వచ్చిన రోగికి మరింత రోగాన్ని చేకూరేలా దవఖాన పరిస్థితి ఉండేదని, దాని స్థానంలో ప్రజలకు అందుబాటులో ఉండేలాగా, కార్పొరేటర్ హాస్పిటల్ కు దీటుగా అధునాతన హంగులతో 100 పడకల దవఖానను ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా నిర్మించడం జరుగుతుందని, దీనికోసం శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని చెప్పారు.

**ఫార్మాసిటీ రద్దుతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం...**

నియోజకవర్గ పరిధిలోని యాచారం మండలంలో వార్మసిటీ పేరుతో ప్రజల వద్ద నుండి అడ్డగోలుగా భూములు లాక్కొని ఒక విష వలయాన్ని సృష్టించాలని, గత పాలకులు ఫార్మాసిటీ అనే ఒక పేరుతో, ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసి సొమ్ము చేసుకోవడం జరిగింది. దీంతో 100 కిలోమీటర్ల మేర వాయు కాలుష్యం, భూగర్భ జలాల కాలుష్యం ఏర్పడుతుందని, ప్రజలకు నష్టం వాటిల్లుతుందని, ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, దీనిపై ఏడు సంవత్సరాలు పోరాటం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫార్మసిటిని రద్దు చేయడం జరిగింది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రపంచంతో పోటీపడే ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రజలు ఈ యొక్క ఫ్యూచర్ సిటీతో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ఎవరు కూడా తమ భూములను అమ్ముకోవద్దని ఎమ్మెల్యే రంగారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సుజాత, పద్మజ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఈసీ శేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్ రావు, ఏఎంసి డైరెక్టర్లు రాజు, భాస్కరాచారి, మస్కు నరసింహ, శ్రీశైలం (రామారావు), తాళ మహేష్ గౌడ్,, డివిజన్ వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి విద్యాదరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## అమ్మకానికి గిరిజన పసికందు..!

**విషయం తెలుసుకొని పసికందును స్వాధీనం చేసుకున్న సంబంధిత శాఖ అధికారులు.!**

**షాద్ నగర్. మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని ఉప్పరిగడ్డ తండాలో ఓ గిరిజన పసికందును లక్ష రూపాయలకు బేరం పెట్టి అమ్మజూపిన గిరిజన దంపతులు. విషయం తెలుసుకున్న ICDS శాఖ అధికారులు దంపతుల వద్దకు వెళ్లి పసికందును చేరదీసి షాద్ నగర్ పోలీసుల సమక్షంలో శిశు విహార్ కు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...



## సర్పంచ్ ల సంఘం మండలాధ్యక్షుడిగా ప్రవీణ్ రెడ్డి

**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మండల సర్పంచ్ ల సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా ఎత్ బార్ పల్లి గ్రామ సర్పంచ్ చింతకింది ప్రవీణ్ రెడ్డి ఎన్నికయ్యారు. మండలంలోని 19 గ్రామాలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల కార్యవర్గాన్ని నియమించుకున్నారు. మండల అధ్యక్షునిగా ఎత్ బార్ పల్లి గ్రామ సర్పంచ్ చింతకింది ప్రవీణ్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ లు ఎన్నికయ్యారు. వీరికి ఆయా మండలాల సర్పంచ్ లు సన్మానం చేశారు. సర్పంచ్ ల హక్కుల కోసం, పెండింగ్ ఉన్న బిల్లులు వచ్చేందుకు కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

# రోడ్డు భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత

**ట్రాఫిక్ అవగాహన సదస్సులో ఏసిపి నాగభూషణం**



**రాజేంద్రనగర్ మహా ;** ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, ఆర్‌జిఐఏ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ, ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ తో కలిసి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. 100 మంది గ్రామ యువకులు పెద్దలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించి, వారికి అరైవ్ అలైవ్ టేబుల్ క్యాలెండర్లను పంపిణీ చేశారు. సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వాహనంలో ముందు, వెనుక సీట్లలో కూర్చునే ప్రయాణీకులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు.

**మద్యం సేవించి వాహనం నడపరాదు**


డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. తప్పు మార్గంలో ప్రయాణించడంతో సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం వంటివి చేయకూడదని సూచించారు. హైవేలపై ఆటోల ప్రయాణం, ఓవర్‌లోడింగ్, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం మరియు హై బీమ్ లైట్ల వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత , ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఏసీపీ నాగ భూషణం తెలిపారు.

# ముఖ ద్వారాలు గ్రామాల గౌరవాన్ని పెంచుతాయి



- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- షాద్ నగర్ మున్సిపాలిటీ సోలిపూర్ గ్రామం నూతన ముఖద్వారాన్ని ప్రారంభించిన అంజయ్య యాదవ్
- తన తండ్రి జ్ఞాపకార్థం ముఖ ద్వారం ఏర్పాటుచేసిన చీపిరి రమేష్ యాదవ్

**షాద్ నగర్, మహా:** గ్రామాలకు, పట్టణాలకు ఉండే ప్రధాన ముఖద్వారాలు ఆ గ్రామం, పట్టణం యొక్క గౌరవాన్ని పెంచడంతోపాటు సంస్కృతిని చాటుతాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపాలిటీ సోలిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు చీపిరి రమేష్ యాదవ్, వారి సోదరులు తన తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటుచేసిన ముఖ ద్వారాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ముఖ ద్వారాలు ఆ గ్రామం, పట్టణం యొక్క సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభంభిస్తాయని, అదేవిధంగా భద్రతా ప్రామాణికాలకు అండగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. గ్రామానికి ప్రత్యేక ఆకర్షణ కలిగించే విధంగా స్వాగతతోరణం ఏర్పాటు చేయడం హర్షదాయకమని ఈ సందర్భంగా చీపిరి రమేష్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ చైర్మన్ నరేందర్, పట్టణ అధ్యక్షులు నటరాజ్, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రవి యాదవ్, చిన్న యాదగిరి నరేందర్, పొచమోని నందు యాదవ్, చందు నాయక్, నర్సింలు యాదవ్, సింగపగా వెంకటేష్, సింగపాక కుమార్, సింగపాక యాదయ్య, పాత్లావత్ సోమ్లా నాయక్, మోహన్ నాయక్, రాము యాదవ్, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, పి.జంగయ్య, శేఖర్ యాదవ్, కృష్ణయ్య, రాములు, అంజయ్య, యాదయ్య యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, హరీష్ రెడ్డి, పి.యాదగిరి,కుమారి శ్రీను, గ్రామస్థులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆమనగల్లు, మహా:** పాలమూరు రెడ్డి సేవా సమితి నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సేవా సమితి సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాలమూరు రెడ్డి సేవా సమితి అమనగల్లు అధ్యక్షులు చెన్నారెడ్డి మాట్లాడుతూ.ఆర్థికంగా వెనకబడిన రెడ్డి కులస్థులకు ప్రతీ ఒక్కరు చేయూతనందించాలని సూచించారు. అన్నిరంగాలలో రెడ్లు తమదైన పాత్ర పోషించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, వెంకటరెడ్డి,నరసింహా రెడ్డి,ప్రతాపరెడ్డి,శ్రీధర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, భగవాన్ రెడ్డి, జంగారెడ్డి,రఘుపతి రెడ్డి,లోహిత్ రెడ్డి, నరసింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్,భూపతిరెడ్డి, చెన్నారెడ్డి, రాజిరెడ్డి,జంగారెడ్డి,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### శంషాబాద్ ఎయిర్పోర్ట్ ప్రధాన

## రహదారిలో రోడ్డు ప్రమాదం

**ప్రమాదంలో ఐదు నెలల గర్భవతితో పాటు ఆమె తల్లికి గాయాలు**

**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రధాన ధారిలో ఉబర్ క్యాబ్ డ్రైవర్ డివైదర్ను ఢీ కొట్టడంతో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వెళుతున్న ఊబర్ క్యాబ్ డ్రైవర్ ఎయిర్ పోర్ట్ వెళ్లే ప్రధాన రహదారిలో డివైడర్ ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో ఐదు నెలల గర్బవతితో పాటు అమె తల్లికి స్వల్పంగా గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన అంబులెన్స్, పోలీసులు గంటలు గడిచిన రాకపోవడంతో బాధితులు అవేదన వ్యక్తం చేశారు. గంట తరువాత సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రైవేట్ అంబులెన్స్ లో క్షతగాత్రులను శంషాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని సమాచారం.



## ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**రాజేంద్రనగర్ మహా ;** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అఖిల భారత ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగవల్లులను వేశారు. పోటీలలో విజయం సాధించిన మహిళలకు యువతులకు బహుమతులు అందజేశారు. టింగ్లికార్ లహరిక ,హిరేకార్ సంజన,టింగ్లికార్ శరణ్య,మల్తుంకార్ విష్ణుప్రియ,హిరేకార్ లోకేశ్వరి, హిరేకార్ వర్షిత,హిరేకార్ భవ్యశ్రీ లు బహుమతులు పొందారు. కార్యక్రమంలో మురరికార్ ప్రశాంత్, డాక్టర్ అండేకార్ శ్రీనివాస్,డాక్టర్ మల్లెకిడికార్ మురళి,నడికుడేకార్ రాజేంద్రప్రసాద్, హరీష్ నాగేశ్వరావు, శంకర్ బాబులాల్,హిరేకార్ నాగేశ్వర్ రావు, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలు, ప్రభుత్వానికి పత్రికలు

## వారధిగా ఉండాలి

- మండల సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షుడు, బాకారం జాగీర్ సర్పంచ్ ఎల్గని వెంకటేష్
- మహా న్యూస్ మండల దిన పత్రిక 2026 క్యాలండర్ ఆవిష్కరణ

**మొయినాబాద్ మహా:** ప్రజలు, ప్రభుత్వానికి పత్రికలు వారధిగా ఉండాలని మండల సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షుడు, బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం మొయినాబాద్ మహా న్యూస్ దినపత్రిక 2026 క్యాలండర్ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారం జాగీర్ గ్రామంలో అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, అనుకూలంగా కాకుండా ప్రజల సమస్యలపై పనిచేయాలని తెలిపారు. పత్రికలు ప్రజలు, ప్రభుత్వాలకు వారధిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రచురించాలని అంతే కాకుండా అర్హులైనవారందరికీ అందేలా తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ అధికారుల పనితీరుపై కూడా నిరంతరం అధ్యాయం చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలను పాలకులు అధికారుల దృష్టికి పత్రికలు తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

# కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి: ఆచారి



**ఆమనగల్లు, మహా:** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేపడుతుండగా అన్ని అర్హతలు ఉన్న కల్వకుర్తిని జిల్లాగా ప్రకటించాలని బీజేపీ నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు...మంగళవారం ఆమనగల్లు మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లాల పునర్విభజన చేపట్టేందుకు కసరత్తు చేస్తుండగా కల్వకుర్తి పట్టణాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు కలిగి ఉన్నాయని ఈ నియోజకవర్గానికి చెందిన జైపాల్ రెడ్డి తెలంగాణ ఏర్పాటులో ఎంతో కృషి చేశారని జైపాల్ రెడ్డి గుర్తుగా ఆయన పేరుతో ఈ జిల్లాను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల జనవరి 16 నాడు జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా కల్వకుర్తిని జిల్లాగా ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కల్వకుర్తిని జిల్లాగా ఏర్పాటు చేయడానికి బిజెపి తమ పూర్తి మద్దతును తెలుపుతుందని ప్రభుత్వం కల్వకుర్తిని జిల్లాగా ప్రకటిస్తే ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షించి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపల్ పట్టణాలలో ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకుంటుందని లేదంటే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఏ ఉద్యమాన్నికైనా పూనుకుంటుందని ఆచారి తెలిపారు..సమావేశం అనంతరం ఆమనగల్లు మున్సిపాలిటీ కమల నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ను ఎత్తివేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. 13వ వార్డు కమల నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు నివసించే ప్రాంతానికి అతి సమీపంలో మున్సిపల్ అధికారులు అక్రమంగా చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ఈ డంపింగ్ యార్డు కారణంగా దుర్వాసన వ్యాపించడం, ఈగలు-దోమలు విపరీతంగా పెరగడం, పరిసర ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీలో ఉన్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలన్నారు.. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి కండె హరి ప్రసాద్, నాయకులు నర్సింహా,లక్ష్మణ్, విష్ణు,శ్రీకాంత్ సింగ్, విక్రమ్ రెడ్డి, వెంకటయ్య,ఆనంద్, శేఖర్,శ్రీనివాస్, రాజు,దుర్గయ్య పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లతో కలిసి పని చేద్దాం

మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు అవిషిపేట అంజనేయులుగౌడ్



**మొయినాబాద్ మహా:** గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్ లతో కలిసి అందరం పని చేద్దామని మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు అవిషిపేట అంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులు తూర్పు జితేందర్రెడ్డిలు అన్నారు. చిన్నమంగళవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలో మొయినాబాద్ మండల ఉపసర్పంచ్ల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షులుగా చిన్నమంగళారం అంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా అమ్లాపూర్ జితేందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుద్దీనూడ ఆలూరి రవీందర్, కార్యదర్శిగా కేతిరెడ్డిపల్లి అనిత, ఎలక్కగూడ శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీరామ్ నగర్ మెర్రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోమ అవినాష్యదవ్, కుమ్మరి రాజు, సలహాదారులుగా నక్కలపల్లి నిరంజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం అంజనేయులుగౌడ్, జితేందర్రెడ్డిలు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లు, నూతన కార్యవర్గంతో కలిసి అందరం పని చేసుకుందామన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా మన ఊరు మన గ్రామం పేరుతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసేందుకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

## గిరాయి గుట్ట తండా బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- తండాల అభివృద్ధికి ఎన్ని కోట్లయినా వెనుకాడేది లేదన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పార్టీలకతీతంగా తండాలను అభివృద్ధి చేస్తున్నామన్న ఎమ్మెల్యే
- రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే తో పాటు పాల్గొన్న సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్




**షాద్ నగర్. మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామం నుండి గిరాయిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి గుట్ట వరకు బిటి రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారంతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చి సంవత్సరం పూర్తి కాకముందే మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ రహదారి పూర్తయితే భక్తులు,స్థానికులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగవుతుందని తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ పంచాయతీలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని గ్రామ పాలకవర్గం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల సహకారం తో అన్ని సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.గ్రామంలో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని గ్రామ పాలక వర్గం తెలియజేసింది. షాద్ నగర్ నియోజకవర్గం లోని తండాల అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి వెనుకాడేది లేదని పట్టణాలకు దీటుగా తండాలను అభివృద్ధి పరుస్తామని ఎ మ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా తండాలను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్,ఉప సర్పంచ్ రాజు, కంసాన్ పల్లి సర్పంచ్ గీతా యాదయ్య,వార్డు సభ్యులు రాణి పాండు , రాజు , మౌనిక రమేష్ , పవన్ కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్ , మాజీ వార్ సభ్యులు బాలు, శంకర్, పూజారి పెంటు, డాక్టర్ రవి, మండల మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఖాజ ఎద్రిస్ పాషా, పులిచెర్లకుంట సర్పంచ్ రాజు తండా పెద్దలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

### ప్రజాసేవాభవన్ లో కార్యక్రమం

కూర సర్పంచ్ అడ్డి వెంకటరెడ్డి,నాయకులు అరికెళ్ళ అరవింద్ ఆధ్వర్యంలో
పెద్ద సంఖ్యలో బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక
కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి నిత్యం చేరికలు జరగుతున్నాయి. తాజాగా మంగళవారం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో జైనథ్ మండలం కూర సర్పంచ్ అడ్డి వెంకటరెడ్డి,నాయకులు అరికెళ్ళ అరవింద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కొండ గంగాధర్, మునిగేల విట్టల్, సందా నర్సింగ్, లోక ప్రవీణ్ రెడ్డి, రంగినేని శాంతన్ రావు, భూపెల్లి శ్రీధర్, రఫిక్, సుధాకర్ గౌడ్, ఎల్టీ భోజరెడ్డి, అల్చేట్టి నాగన్న,మంచికట్ల ఆశమ్మ శ్రీలేఖ, శంకరయ్య, ఆశన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొరటా చెనాక పంప్ హౌజ్ ను సందర్శించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ వరప్రదాయిని కొరాటా చెనాక బ్యారేజ్ ద్వారా ఆయకట్టు దారుల ఆశలు నెరవేరనున్నాయని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ నెల 16న సీఎం రేవంత్ రెడ్డి బ్యారేజ్ పంపు హౌస్ ప్రారంభించనున్న సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మంగళ వారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పంపు హౌస్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్ట్ గురించి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణం లో జాప్యం పై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. 2016లో ప్రారంభించిన ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయి ఈ పాటికే ఆయకట్టుదారులకు సాగు నీరుతో పాటు గృహాలకు త్రాగు నీరుని కూడా అందించాల్సి ఉందన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల పెండింగ్ పనులను నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేస్తుందన్నారు. ఆయకట్టు ప్రతి ఎకరానికి నీరు పారించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి కొరట సర్పంచ్ ఇందూర్ సవిత వామన్,ఉప సర్పంచ్ నైతం తులసిదాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా గంగాధర్ , కలాల శ్రీనివాస్,మునిగేల విట్టల్, లోక ప్రవీణ్ రెడ్డి, మంచికట్ల ఆశమ్మ, శ్రీలేఖ,,జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి, ఇమ్రాన్ , సుధాకర్ గౌడ్, యెల్టి భోజారెడ్డి , షకీల్ ,శంకరయ్య, సర్పంచులు అచ్యుత్, జగదీష్ రెడ్డి, బాదన్ రవిందర్, బత్తుల శ్రీనివాస్,గ్రామస్తులు శంకర్, వామన్, ఇందూరి లింగన్న భోరజ్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎన్, మహా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా :** ప్రజల సమస్యలపై గళమెత్తుతూ వాటి పరిష్కారం కోసం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఏఎన్ఎన్ తెలుగు ఛానల్ , మహా దిన పత్రిక పని చేస్తున్నాయని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో ఏఎన్ఎన్ ఛానల్ మహా పత్రికల నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. మంచి విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజా పక్షాన నిలిచి మరింత ప్రజాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏఎన్ఎన్ ఛానల్ , మహా పత్రిక సిబ్బందికి అభినందనలు తెలియ చేస్తూ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కొండ గంగాధర్, లోక ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, మంచికట్ల ఆశమ్మ,శ్రీలేఖ,సందానర్సింగ్, మునిగెల విఠల్, అల్చెట్టి నాగన్న, బూర్ల శంకరయ్య,రఫీక్ , షకీల్ పాల్గొన్నారు.

## ఓ మంత్రి మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు ఎప్పుడు

గెలిసి రెండు సంవత్సరాలు పూర్తయింది... ఆర్టీసీ బస్టాండ్ సులబ్ కాంప్లెక్స్ ఎప్పుడు పూర్తవుతుంది
మాజీ ఎమ్మెల్యే సుమన్ నిధులు పట్టుకొస్తే... మీరు ఇతర పనులకు మళ్లిస్తున్నారు
చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రికి బీఆర్ఎస్ ప్రశ్నల వర్షం



**మందమర్రి, మహా :** ఓ చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు ఎప్పుడు జరిపిస్తారని భారత రాష్ట్ర సమితి మందమర్రి పట్టణ అధ్యక్షులు జంగిలి రవీందర్, సెక్రటరీ జనరల్ బండారి సూరిబాబులు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓచెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, కార్మిక శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికలలో సమయంలో మందమర్రి ఏజెన్సీ ప్రాంతాన్ని మున్సిపాలిటీగా మారుస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు ఎన్నికలు జరిపించకపోవడం సిగ్గుచేటు అని ఎద్దేవ చేశారు. అలాగే మందమర్రి పట్టణ అభివృద్ధి పనులు చేయడంలో కూడ పూర్తిగా విఫలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. మందమర్రి మార్కెట్ టిఎస్ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సులబ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసిన ఇప్పటివరకు కూడా పూర్తి కాకపోవడం మంత్రి పనితనానికి నిదర్శనమని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మందమర్రి మున్సిపాలిటి అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు తీసుక వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారని వెల్లడించారు. అందులో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి 9.50 కోట్లు, కేసిఆర్ పార్క్ 3.50 కోట్లు, హిందూ స్మశాన వాటికకు 2.00, కోట్లు,యాపల్ ప్రాంత హిందు స్మశాన వాటిక 1.60 కోట్లు, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ 30 లక్షలు, ముస్లిం గ్రేవ్ యార్డు 30 లక్షలు, పట్టణంలోని ప్రధాన రోడ్లు పోస్ట్ ఆఫీస్ నుండి పాల చెట్టు ఏరియా వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ కొరకు 2.00 కోట్లు, అంబేద్కర్ స్కిల్ సెంటర్ కొరకు 5.00 కోట్లు, మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని దోబీ ఘాట్ కొరకు 2.00 రూపాయలు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ పనులను పూర్తి చేయకపొగ ఈ అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తూ తాను నిధులు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మందమర్రి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, మద్ది శంకర్, కొంగల తిరుపతిరెడ్డి, బోరిగం వెంకటేష్, మేడిపల్లి మల్లేష్, భూపెల్లి కనకయ్య,పల్లె నర్సింగ్, వీరరెడ్డీ, నల్వాల సమ్మయ్య, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, ముస్తఫా, బెల్లం అశోక్, దాసరి నవీన్,రవి నాయక్, మొగురం శ్రీనివాస్, రాకేష్, పోషం, రవి వర్మ, పవయ్య ,శేఖర్ యాదవ్, వేణుగోపాల్, సంగర్తి సంతోష్ , కొండం శ్రీను,ముల్కల రమేష్, మోహన్ ,బెల్లం అరుణ్, మొగిలి అజయ్,సీపెల్లి సాగర్, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





మంచిర్యాలజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, మహా:ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు నిర్మించే భవనాలను త్వరితగతన పూర్తి చేయా లని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపుగదుల నిర్మాణ పనులను ఆకస్మికంగాసందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగు నీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,ప్రహరీగోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టికఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగాపూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు/పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేసేందుకు పంట సాగుకు అవసరమైన వ్యవసాయ అధునాతన పరికరాలను అర్హులైన రైతులకు అందించి పంట దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంఎస్.ఎం.ఎ.ఎం. 202526 లో భాగంగా అర్హు లైన రైతులకు యాంత్రికరణ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు.బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతులు అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లబ్ధి పొందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల కు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసా య యాంత్రీకరణ కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీయం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

కంది శ్రీనివాస రెడ్డి


**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లాలోని భోరజ్ మండలం కొరటా చెనాకా బ్యారేజీ పంప్ హౌజ్ ప్రారంభానికి తెలంగాణ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఈనెల 16న ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గంతో పాటు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం నిర్మల్ జరిగే బహిరంగ సభలో కూడా జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను కూడా జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రోడ్డు భద్రతా నియమాలు ప్రతీ ఒక్కరూ పాటించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వరంగల్ మహా;** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ లో అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తో కలిసి వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ పాల్గొని రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనల పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఎనుమాముల పోలీస్ స్టేషన్ సీఐ జువాజి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ అతివేగం మద్యం సేవించి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గాల్లో నడుస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరుచు కోవాలని, మత్తు వదిలి మైదానానికి రావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా;** భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ జిల్లా ప్రజలకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ రైతుల కష్టానికి ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆంగ్ల నూతన సంవత్సరం ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఐక్యతతో పండుగలను జరుపుకోవడం మన బాధ్యత అని ఆయన తెలిపారు.

## గాంధీ పేరుతో ప్రజలను నయవంచన చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ



బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ మహా;** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లాలో వీబిజీ.. రామ్ జీ చట్టం పై వరంగల్ నగరం కొత్తవాడ లోని ఎస్ఎస్ కే సమాజ్ మందిరంలో ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ మల్లాడి తిరుపతిరెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ పేరుతో మోదీ పేద ప్రజలను ఆదుకోవడం లక్ష్యంగానే ఈ వీబిజీ.. రామ్ జీ చట్టం ఉపాధి హామీ పథకం మార్పు చేయడం జరిగిందని వ్యవసాయానికి బాసటగా ఉండేలా ఈ పథకాన్ని మార్పు చేసిన ఘనత మోదీ కే దక్కుతుందని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడి పని చేయాలంటే కొన్ని మార్పులు అనివార్యమని ఇందుకు ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. ఓ వైపు ప్రపంచమంతా మోదీ పాలనలో భారతదేశం వైపు చూస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం ప్రతి చిన్న విషయానికి ప్రధాని మోదీని తప్పు పట్టడం సరికాదని అన్నారు. అందులో పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వారి ఎదుగుదలకు ఉయోగాడెలా రూపొందించారని గతంలో ఉపాధి హామీ నిధులు దారి మల్లించి అవినీతి కీ ఆస్కారం ఉండేలా కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ ప్రభుత్వం ప్రతి పైసా పేదలకు చేరేలాగా అకౌంటబిలిటీ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని అవినీతిని రూపుమాపి పేదలను అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఈ వికసిత్ భారత్ పేరుతో ఉపాధి నిర్వహణను చేయబోతున్నట్లు తెలిపారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ గాంధీ పేరుతో చేసిన నాటకాలు ఒక్కొక్కటి బయటపడు తున్నాయని ఇవన్నీ భారత దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అసలు గాంధీలు ఎవరు నకిలీ గాంధీలు ఎవరో ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. పేద ప్రజల కోరకు అంత్యోదయ విధానంతో బిజెపి పాలన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్ని సంక్షేమ పథకాలు అవినీతిమయం అయిన సంగతి ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని మోదీ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాల్లో అవినీతికీ, అక్రమాలకు, అన్యాయాలకు తావు లేకుండా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. అంతే గాని మీలాగా నకిలీ గాంధీ పేరుతో నాటకాలు చేయడం లేదని పేద ప్రజలకు నేరుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, ప్రభాకర్, జిల్లా గడల కుమార్, జిల్లా కార్యదర్శులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, మహా,:** తాండూరు మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “అరైవ్ అలైవ్ రోడ్డు భద్ర త అవగాహన సదస్సు కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మృతురాలి కూతురికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగి న కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అ తిథిగా పాల్గొని ఇటీవల రోడ్డుప్రమా దంలో మరణించిన మహిళ కుటుంబా న్ని ఎమ్మెల్యే పరామర్శించారు.మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉండగా, ఒక కూతురి వివాహం వచ్చే నెలలో జరగనుంది. ఈ విషాదాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు బాధిత కుటుంబానికి రూ.10,000/ ఆర్థిక సహాయం అందించారు.ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని,ఇటువంటి కష్టకాలంలో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎగ్ భాస్కర్ ఏసీబీ రవికుమార్ తాండూర్ సిఐ దేవయ్య తోపాటు ఎస్సై లు పాల్గొన్నారు.



## నగరంలో అసంపూర్ణంగా అభివృద్ధి పనులు

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి
నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలో అసంపూర్ణంగా మిగిలి వున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ మేయర్ ఛాంబర్ లో యూ ఐ డిఎఫ్, 15 ఫైనాన్స్ తదితర పథకాల క్రింద చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో డివిజన్ల వారీగా పలు సమీక్షించి త్వరితంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు పథకాల కింద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఎస్ ఈ సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, రవి కుమార్, డి ఈ లు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్ మహా :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గరిగంటి కరుణాకర్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. గతంలోనే బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం నేరుగా కరుణాకర్ ఇంటికి వెళ్లి సొంతంగా 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కరుణాకర్ కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటామని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పెద్దన్నలా అండగా ఉండి ఆదుకుంటామని పేర్కొన్నారు. కాగా కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చొప్పదండి నియోజకవర్గం ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

## ప్రజా భవన్ లో పచ్చి అబద్దాలు మాట్లాడిన రేవంత్ రెడ్డి
# తన అబద్ధపు మాటలు మానుకొని వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్**



**సూర్యాపేట జిల్లా మహా:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండా తమ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందంటూ నిన్న ప్రజా భవన్ లో పచ్చి అబద్దాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అబద్ధపు మాటలు అసత్య ప్రచారాలు మానుకొని ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు మంగళవారం మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తున్న తీరు బాధాకరమని ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుని హోదాలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్లను అదే నెలలో 6000/ పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తిస్తామని ముఖ్యంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండేళ్ల పరిపాలనలో నేటి వరకు వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా నిన్న ప్రజాభవన్ లో తమ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి పాటుపడుతుందంటూ అబద్ధపు మాటలు చెప్పిన తీరు దురదృష్టకరమని నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వికలాంగుల సమాజంపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను వెంటనే వాయిదా వేసి వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలోనూ వికలాంగులను కోఆప్షన్ సభ్యులుగా నియమించాలని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ హామీ బ్యాక్లాగ్ ఉద్యోగాల హామీలను నెరవేర్చడంతో పాటు 2024 డీఎస్సీలో మెరిట్ స్కోర్ సాధించిన వికలాంగుల పిల్లలకు బోధించే స్పెషల్ బిఎడ్ అభ్యర్థులకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు స్పెషల్ బిఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్ బట్టు రాజు విద్యార్థి సంఘం నాయకులు బండి శ్రీనివాస్ మైసగళ్ళ జగన్ పులి నాగభూషణం కేశవ్ కొర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు

## 'అరైవ్ - ఎలైవ్' నిరంతర రోడ్డు భద్రత ఉద్యమం

- రోడ్డు ప్రమాదాల రహిత సూర్యాపేట జిల్లా కోసం పౌరులు బాధ్యతగా వ్యవహరించాలి
- జిల్లా ఎస్పీ కె. నరసింహ



**సూర్యాపేట జిల్లా మహా:** 'అరైవ్ ఎలైవ్' (సురక్షిత గమ్యం సజీవ ప్రయాణం) అనేది కేవలం ఒక్క రోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలో కిరాణా ఫ్యాన్సి మర్చంట్ హాల్ నందు నిర్వహించిన రోడ్డు భద్రతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అరైవ్ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు,ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం,ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో అరైవ్ ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇది ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత పట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతక మవుతోందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని,రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని అన్నారు.మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్' (రహదారి హీరో) అని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు బాధ్యతగా మెలగాలని ఎస్పీ కోరారు. అంతరం రోడ్డు భద్రత పట్ల ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, పౌరులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇంచార్జీ ఆర్టీవో జయప్రకాష్‌రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టిసి డిఎం సునీత, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ గీతావాణి, ఆర్ఐఓ ప్రశాంతి,ఎస్ఐలు సాయిరాం, ఏడుకొండలు మహేందర్,ఐలయ్య, వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మించుటకు భూములిచ్చిన
# రైతులందరికీ ధన్యవాదములు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ముగ్దం నగర్ లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు కు భూములు ఇచ్చిన రైతులతో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అర్హతలు మేరకు భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఇందిరమ్మ ఇల్లులు అలాగే ఈ ప్రాంతానికి స్మశాన వాటిక మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్మించడం ద్వారా రైతులకు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఆధునాతన వ్యవసాయం కొరకు అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించవచ్చని అలాగే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని భూములు కోల్పోయిన వారందరికీ న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు కోరిన ఉద్యోగ అవకాశాలుయూనివర్సిటీ అధికారులతో మాట్లాడుతానని అలాగే ఇందిరమ్మ ఇల్లులు,స్మశాన వాటిక మంజూరు కొరకు తప్పకుండా నా వంతు ప్రయత్నం చేస్తానని సానుకూలంగా కలెక్టర్ స్పందించారు. అక్కడే ఉన్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్ లు ఇచ్చి బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ప్రొబెషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,డి టి నాగేందర్,ఆర్ ఐ షరీఫ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనే ప్రసవం అయిన వైద్యాధికారి డా. స్రృతి




**హుజూర్ నగర్ మహా :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలపై నమ్మకాలను పెంచడం లో భాగంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ వైద్యాధికారినిగా పనిచేస్తున్న డాక్టర్ ఆర్.శృతి చంద్రశేఖర్ మొదటి కాన్పు నొప్పులతో మంగళవారం ఉదయం 4:20 గంటలకు ఉమ్మనీరు అంతా కోల్పోయి నేరెడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగింది వెంటనే స్పందించిన వైద్య సిబ్బంది డాక్టర్ పున్న నాగిని బృందం మరియు సిబ్బంది అంతా సకాలంలో స్పందించి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి మధ్యాహ్నం 1: 55 నిమిషాలకు పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది.బిడ్డ 2.8 కేజీల బరువుతో తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉన్నారు.పనిచేస్తున్న ఆసుపత్రిలోనే ప్రసవం కావటం ప్రజలందరికీ ఆదర్శంగా ఉండాలని తనకు సురక్షిత సాధారణ ప్రసవం చేసిన డాక్టర్ నాగిని కి మరియు పిహెచ్ సి సిబ్బందికి డాక్టర్ శృతి వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జపాన్ పర్యటనకు ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని
# అభినంధించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ మహా :** "సకురా" సైన్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని గుర్రాల శివాంజలిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఎలగందల్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న శివాంజలి రాత పరీక్ష, స్క్రీన్ టెస్ట్ ద్వారా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. రాష్ట్రం నుండి నలుగురు మాత్రమే ఈ పర్యటనకు ఎంపికవగా అందులో జిల్లాకు చెందిన శివాంజలి ఉండడం విశేషం. మే 24 నుండి 30 వరకు జపాన్ పర్యటించి అక్కడి పరిశ్రమలు, పరిశోధన సంస్థలను సందర్శిస్తారు. శివాంజలిని జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, తల్లిదండ్రులు కరుణాకర్, శారద పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్ మహా :** త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా,మఠం పల్లి మండలం, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ మట్టపల్లి లో గవర్నర్ రాక ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా కలెక్టర్ కు ఆలయ పండితులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను,ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు,కాలువలు,నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, రోడ్ల పై ఎక్కడైనా గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని,అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండడమే కాకుండా, అత్యవసర మందులు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ హెలి ప్యాడ్, పార్కింగ్,ట్రాఫిక్, బందోబస్తు చూసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్ కుమార్, ఈవో జ్యోతి, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ భోగి, సంక్రాంతి,
# కనుమ శుభాకాంక్షలు

**మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట జిల్లా మహా:** మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరుపుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా బోగిమంటలు, పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

## మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు
## అర్హులైన అభ్యర్థులు/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానం


**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లాలోని (5) మున్సిపాలిటీలలో నిర్వహించనున్న 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు అర్హులైన అభ్యర్థులు/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు,సంస్థలు ఈ నెల 17 న ఉదయం 11 గంటలకు, సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హాజరుకావాలని ఆయన కోరారు. వివరాలకు 9885627131 ఫోన్ నంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## తెలంగాణలో ఉద్యమకారుల బతుకు ఆగమేనా?

**నిజమైన ఉద్యమకారులను గుర్తించండి : సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ, మహా :** త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు ఆగమేనా అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆరోపించారు త్యాగాలు అంటేనే తెలంగాణ తెలంగాణ అంటేనే పోరాటాలు అలాంటి తెలంగాణ రాష్ట్రంలో వీరోచితమైన పోరాటాలు చేసి పోలీసుల లాటిలు తూటలకు బెదరకుండా జైలు జీవితాలను అనుభవించి రాష్ట్రాన్ని సాధించిన సాధకులు నేటికీ వారి జీవితాలు ఛిద్రమై రోడ్డున పడ్డారు తెలంగాణ వ్యతిరేకులు భోగాలు అనుభవిస్తున్నారు ఇవన్నీ చూసిన ఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు రావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు

# ఓటర్ ల హక్కులను కాలరాస్తున్నారు



**మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు**

**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ మున్సిపాలిటీలో ఓటర్ జాబితాల వ్యవహారం తీవ్ర గందరగోళానికి దారి తీసిందని, ఓటర్ హక్కులను కాలరాస్తున్నారని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం హుజూర్ నగర్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ముసాయిదా ఓటర్ జాబితా మరియు తుది ఓటర్ జాబితాల మధ్య భారీ తేడాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎలాంటి అప్లికేషన్లు లేకుండానే ఓటర్ల పేర్లను ఒక వార్డు నుంచి మరో వార్డుకు మార్చడం పూర్తిగా అన్యాయమని అన్నారు. 30-40 సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో నివసిస్తున్న ఓటర్లను కూడా వేరే వార్డులకు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.ఈ తరహా మార్పులు ప్రజల ఓటు హక్కుతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని జక్కుల నాగేశ్వరరావు ఆరోపించారు ప్రజలతో సంబంధం లేకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఓటర్ జాబితాల్లో జరిగిన అక్రమ మార్పులను తక్షణమే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.అంతే కాకుండా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల వార్డులను కూడా మార్చడం ఏమిటి ఇది ఏ నిబంధనల ప్రకారం జరిగిందని ఆయన ప్రశ్నించారు. ఇది ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు.లేనిపక్షంలో ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసంన్యాయపరమైన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించి, ఓటర్ జాబితాల్లో ఉన్న తప్పులను వెంటనే సరిదిద్దాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్లో ఉద్యోగులు ప్రసవించడం ద్వారా
## ప్రభుత్వ హాస్పిటల్స్ పై ప్రజలకు నమ్మకం కల్గుతుంది

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్ మహా:** నేరేడుచర్ల ప్రభుత్వం ఆస్పత్రి లో ఆయుర్వేద డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శృతి మంగళవారం ఉదయం (ఈరోజు)నేరేడుచర్ల పి హెచ్ సి లో పండంటి ఆడ శిశువు కు జన్మనిచ్చింది.ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పి హెచ్ సి లో ఉన్న శృతి ని అభినందించి బేబీ కిట్ ను అందజేశారు కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాసులు,డిఎంహెచ్ఓ వెంకటరమణ, డాక్టర్ నాగిని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**హుజూర్ నగర్ మహా:** ఈనెల 22,23,24న నిర్వహించే హజ్రత్ జాన్ పాక్ షహీద్ దర్గా ఉర్సు కు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.పాలకీడు మండలం జానపాడు లో జరిగే ఉర్సు ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో మంగళవారం జానపాడు లోని జే పి ఎస్ పంక్షన్ హాల్ లో కలెక్టర్ సమీక్షించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ శూన్యపహాడ్ నుండి జానపాడు దర్గా వరకు రోడ్డు గుంటలతో ఉందని ఉత్సవాల్లోపు మరమ్మత్తులు చేపట్టాలని, గొల్లభామ గుట్ట వద్ద లైటింగ్ అలాగే దర్గా పరిసర ప్రాంతాలలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులను కలెక్టర్ వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఉర్సు కు లక్షలలో భక్తులు వస్తారు కాబట్టి తగ్గిన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు కనబడే విధంగా ధరల పట్టికను అన్ని చోట్ల ప్రదర్శించాలని వక్ఫ్ బోర్డ్ అధికారులను ఆదేశించారు. జానపాడు దర్గా పరిసర ప్రాంతాలలో రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తొలగించాలని, రోడ్లు ఎక్కడైనా గుంటలు ఏర్పడితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీరు వసతి ఏర్పాటు చేయాలని,అగ్నిమాపక అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని విద్యుత్తులో అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ముఖ్యమైన ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ వారు భక్తులకి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వాహనాలను పార్కింగ్ చేపించాలని,ట్రాఫిక్ ను, భక్తులను నియంత్రించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరైనారు.

## బౌండరీస్ ప్రకారం ఓటర్ లిస్టు తయారు చేయలేదు

- 28 వార్డులలో పక్క వార్డు ఓటర్లు కూడా నమోదు
- అవకతవకలు సరి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు
- బీఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాంబాబు

**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ లో మున్సిపాలిటీలో 28 వార్డులో బౌండరీస్ ప్రకారం ఓటర్ లిస్టు తయారు చేయలేదని ఒకే కుటుంబంలో ఉన్న సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా చూడాలని ఎలక్షన్ కమిషన్, కలెక్టర్ ఉన్నతాధికారులు ఆదేశించిన ఓటర్ లిస్టులో తయారీలో మాత్రం ఆ ప్రక్రియ జరగలేదని, 28 వార్డులలో తమ వార్డు ఓటర్ లతో పాటు పక్క వార్డు ఓటర్లు కూడా నమోదు కావడం గత ఓటర్ లిస్టు నే పక్కాగా ప్రచురించారని బీఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాంబాబు శీలంవెంకీ గోబీ రాము మెరుగ సాయి లతో కలిసి ఓట్లు అవకతవకలు సరి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది

## సూర్యాపేట పట్టణంలో ఉప్పల మన్సూర్ విగ్రహాన్ని పెట్టాలి

**ఎం సిపిఐ యు పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామంలో కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ నిలువెత్తు విగ్రహాని కి ఎం సిపిఐ యు సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంపాటి శ్రీను పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ 27వ వర్ధంతి సందర్భంగా ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ మోతే మండలం సిరికొండ గ్రామంలో పుట్టిన కామ్రేడ్ ఉప్పల మన్సూర్ సూర్యాపేట నియోజకవర్గానికి మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగు సార్లు మడమ తిప్పని ప్రజాప్రతినిధిగా కామ్రేడ్ ఉప్పల మన్సూర్ నీతి నిజాయితీకి మారుపేరుగా మాటమీద నిలబడే వ్యక్తిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పైసా కూడా పెట్టని నాయకుడు కామ్రేడ్ ఉప్పల మన్సూర్ అన్నారు.చివరకు సిరికొండ సర్పంచిగా ఎన్నికై తన వృత్తిని కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించినటువంటి మహానాయకుడు కామ్రేడ్ ఉప్పల మన్సూర్ అంతటి నాయకుని విగ్రహాన్ని జిల్లా కేంద్రమైన సూర్యాపేట పట్టణంలో నెలకొల్పాలని వారు ప్రభుత్వ ని కి విజ్ఞప్తి చేశారు తను నివాసం ఉంటున్న ఇంటి స్థలం ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చినటువంటి త్యాగదనుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్ది కాయల ఓంకార్ ఆశయాలు తీసుకుని ప్రజల తరపున నిరంతరం పోరాటం చేసినటువంటి నాయకుడు అంతటి నాయకునికి వారి కుటుంబానికి ఇప్పుడు నిలువు నీడ లేనటువంటి పరిస్థితి చాలామంది నాయకులు వచ్చి పరామర్శించి వెళ్తారే కానీ వారికి తగు న్యాయం చేయలేదు. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసి ఆదుకోవాలని ఎం సిపిఐ యు విజ్ఞప్తి చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ నేడు ఏ చిన్న అవకాశం వచ్చినా కోట్లకు పడిగెత్తి నాయకులు ఉన్న ఈ రోజుల్లో కామ్రేడ్ ఉప్పుల మన్సూర్ తను నమ్మిన సిద్ధాంతం కొరకు పాటుపడుతూ తను చివరి వరకు ఆటోలో బస్సులో ప్రయాణిస్తూ ప్రజా కార్యక్రమాలలో పాల్గొంటూ శాసనసభకు ఆటోలోనే పోయి తన వానిని వినిపించిన మహా నాయకుడు కామ్రేడ్ ఉప్పల మన్సూర్ రని నేటి యువత వారి ఆశయాలను తీసుకొని ముందుకు పోవాలని అన్నారు ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన సిరికొండలో పుట్టి రాష్ట్రవ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రతినిధిగా 30 సంవత్సరాలు ఎన్నికయి నిస్వార్థ జీవితాన్ని అనుభవించిన కామ్రేడు ఉప్పుల మన్సూర్ గారి విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డులో ప్రతిష్ఠించి వర్ధంతి ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు వారి కుమార్తె సంపంగి కొమరక్క పార్టీ నాయకులు కాంపాటి జానయ్య కాంపాటి వెంకన్న బుర్ర వెంకన్న నరేందర్ ఉప్పల నరేందర్ మాజీ సర్పంచ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# తెలుగులో మెరుపు తీగలా మెరిసి మాయమైన ప్రణీత సుభాష్..

ప్రణీత సుభాష్.. టాలీవుడ్ సినిమాల్లో అలా ఓ మెరుపులా మెరిసి మాయమైంది ఈ ముద్దుగుమ్మ. ఏం పిల్లాడో.. ఏం పిల్లదో అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది అందాల భామ ప్రణీత సుభాష్. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే హీరోయిన్ గా అంతగా సక్సెస్ అవ్వలేదు ఈ చిన్నది. ఒకటి రెండు హిట్స్ ఉన్నప్పటికీ పెద్దగా గుర్తింపు రాలేదు ప్రణీత సుభాష్ కు.. ఆతర్వాత అమ్మడు రూటు మార్చింది. సెకండ్ హీరోయిన్ గా చేసి సక్సెస్ అందుకుంది. పవన్ కళ్యాణ్ నటించిన అత్తారింటికి దారేది సినిమాలో నటించింది. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకున్నప్పటికీ ప్రణీతకు మాత్రం అంతగా గుర్తింపు రాలేదు. దాంతో మెల్లగా సినిమాలు తగ్గించింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ లీడ్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే సోషల్ మీడియాతో అభిమానులను ఆకట్టుకుంటుంది.



# హృతిక్ మాములోడు కాదు..

## ఒకవైపు ప్రియురాలు, మరోవైపు మాజీ భార్యతో బర్త్ డే సెలబ్రేషన్స్



బాలీవుడ్ 'గ్రీక్ గాడ్' హృతిక్ రోషన్ జనవరి 10, 2026న తన 52వ పుట్టినరోజును ఎంతో ఆత్మీయంగా జరుపుకున్నారు. భారీ పార్టీలకు దూరంగా, తనకు అత్యంత సన్నిహితులైన కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య ఈ ప్రత్యేక రోజును గడిపారు. ఈ సందర్భంగా తన పుట్టినరోజు వేడుకల నుంచి కొన్ని క్షణాలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. హృతిక్ షేర్ చేసిన ఫోటోలలో ఆయన ప్రియురాలు సబా ఆజాద్, మాజీ భార్య సుసాన్ ఖాన్, వారి కుమారులు హ్రేహాన్, హ్రిదాన్‌తో పాటు సన్నిహితులు కనిపించారు. విడాకుల అనంతరం కూడా కుటుంబంగా కలిసి ఉండడం, పిల్లల కోసం పరస్పర గౌరవంతో ముందుకు సాగడం హృతిక్-సుసాన్‌ల అనుబంధానికి మరోసారి నిదర్శనంగా నిలిచింది. ఈ ఫోటోలతో పాటు హృతిక్ చేసిన భావోద్వేగ పోస్టు అభిమానులను ఆకట్టుకుంది. "ప్రపంచానికి, నా కుటుంబానికి ధన్యవాదాలు. నాకు మెసేజ్ చేసిన, కాల్ చేసిన, పోస్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. బతికి ఉండటం ఒక గౌరవం" అంటూ జీవితం, ప్రేమ, అనుబంధాలపై తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ పుట్టినరోజు వేడుక ఒక ప్రైవేట్ యాచ్‌లో, చాలా ప్రశాంతంగా జరిగినట్లు తెలుస్తోంది. పెద్ద సంబరాల కంటే, ఇలాంటి వ్యక్తిగత వేడుకలకే హృతిక్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని ఈ ఫోటోలు స్పష్టంగా చెబుతున్నాయి. సబా ఆజాద్‌తో ఆయన బంధం కూడా ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదిలా ఉండగా, హృతిక్ కుటుంబ సభ్యులు కూడా సోషల్ మీడియాలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తండ్రి రాకేష్ రోషన్, సోదరి సునైనా రోషన్, సబా ఆజాద్ అందరు భావోద్వేగ పోస్టులతో తమ ప్రేమను పంచుకున్నారు. చిన్ననాటి ఫోటోలు, జ్ఞాపకాలను షేర్ చేస్తూ హృతిక్‌పై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులే కాకుండా, అభిమానులు కూడా సోషల్ మీడియాలో హృతిక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షల వర్షం కురిపించారు. ఆయన వినయం, కుటుంబ విలువలు, ఆధునిక కుటుంబ వ్యవస్థను గౌరవించే తీరును ప్రశంసించారు. మొత్తానికి, హృతిక్ రోషన్ 52వ పుట్టినరోజు ఒక సెలబ్రిటీ వేడుకగా మాత్రమే కాకుండా, ప్రేమ, పరస్పర గౌరవం, కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# సంక్రాంతికి ఎల్లమ్మ పరిచయం

'బలగం' చిత్రంతో ప్రతిభావంతుడైన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు వేణు యెల్దండి. రక్త సంబంధాల గొప్పతనాన్ని మానవీయ కోణంలో ఆవిష్కరించిన 'బలగం' చిత్రానికి సర్వత్రా ప్రశంసలు దక్కాయి. ఈ నేపథ్యంలో వేణు యెల్దండి తాజా చిత్రం 'ఎల్లమ్మ' గురించి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మంగళవారం ఈ సినిమా తాలూకు అప్‌డేట్‌ను సోషల్‌మీడియాలో ఓ వీడియో ద్వారా వెల్లడించారు వేణు యెల్దండి. సంక్రాంతి కానుకగా ఈ నెల 15వ తేదీ సాయంత్రం 'ఎల్లమ్మ' సినిమా ప్రకటనతో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై అగ్ర నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా ద్వారా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ హీరోగా పరిచయం కాబోతున్నట్లు సమాచారం. గురువారం రిలీజ్ చేసే గ్లింప్స్‌తో ఈ సినిమా తాలూకు పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

# జపాన్‌లో 'పుష్ప 2' విడుదల.. ఫ్యామిలీతో కలిసి టోక్యోలో అడుగుపెట్టిన అల్లు అర్జున్!

ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ నేడు టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' (Pushpa Kunrin) అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. డిసెంబర్ 5, 2024న భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.





## బాలీవుడ్‌లో హద్దులు దాటుతున్న

# పీఆర్ వ్యూహాలు

## తాప్సీ పన్ను సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను ఇటీవల హిందీ చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న పబ్లిసిటీ సంస్కృతిపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ వ్యూహాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రమోషన్ అనేది కేవలం తమ సినిమా గురించి మాట్లాడటానికే పరిమితం కాకుండా, ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పడున్న పరిస్థితుల్లో కొన్ని పీఆర్ టీమ్స్ తమ సినిమాలకు హైప్ క్రియేట్ చేయడానికి ఇతర నటులు, సినిమాలపై నెగటివ్ కథనాలు ప్లాంట్ చేస్తున్నాయి. ఇది ఒక రకమైన పోటీ కాదు, పూర్తిగా తప్పుదారి పట్టిన విధానం" అని వ్యాఖ్యానించారు. సినిమా కంటెంట్, నటన, కథ బలం గురించి మాట్లాడాల్సిన చోట, వ్యక్తిగత విమర్శలు లేదా ఇతరులపై నిందలు వేయడం ట్రెండ్‌గా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలాంటి పీఆర్ గేమ్స్‌లో తాను ఎప్పుడూ భాగం కాలేదని తాప్సీ స్పష్టం చేశారు. నేను అలాంటి వ్యూహాలకు దూరంగా ఉండటం పట్ల చాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నాను. నా పని నా సినిమాల ద్వారా మాట్లాడాలని నమ్ముతాను. ఇతరులను కిందకు లాగి పైకి రావడం నాకు ఇష్టం లేదు అని ఆమె తెలిపారు. ఈ మాటలు ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన పోటీ అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని సినీ విశ్లేషకులు అంటున్నారు. తాప్సీ వ్యాఖ్యలు బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం స్టార్ ఇమేజ్, సోషల్ మీడియా ట్రెండ్స్, వైరల్ కథనాలే సినిమాల భవితవ్యాన్ని నిర్ణయిస్తున్న సమయంలో, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు పీఆర్ వ్యవస్థపై పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. చాలా మంది నెటిజన్లు తాప్సీ అభిప్రాయాలకు మద్దతు తెలుపుతూ, "సినిమా హిట్ కావాలంటే కంటెంట్ ఉండాలి కానీ కాంట్రవర్సీలు కాదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తాప్సీ పన్ను, ఈ వ్యాఖ్యలతో మరోసారి తన స్పష్టమైన ఆలోచనలను బయటపెట్టారు. పీఆర్ యుద్ధాలకంటే, నిజాయితీగా చేసిన సినిమా మాత్రమే ప్రేక్షకుల హృదయాలను గెలుస్తుందని ఆమె నమ్మకం ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు వస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com